రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

యాడికి, మార్చి 20(అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వే తో గ్రామాలలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో భూ సర్వే పై రైతులకు అవగాహన ర్యాలీ, గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహించినట్లు, రైతులు భూ సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత అధికారులు వచ్చిన రోజు దగ్గరుండి రీ సర్వే చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనుప్పలపాడు టిడిపి నాయకుడు మార్కె రామాంజనేయులు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దారు రాజకుమార్, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

వేములపాడులో పప్పు శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

యాడికి, మార్చి 20(అనంత ప్రభ)
యాడికి మండలంలోని వేములపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పప్పు శనగ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పప్పు శనగ క్వింటాలు 5650 రూపాయలు మద్దతు ధర ఏర్పాటు చేసిందని, ఎవరైనా రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్మదలుచుకుంటే ముందుగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సి ఎం ఏ.పి.పి లో పేర్లు నమోదు చేసుకోవాలని, పప్పు శనగ కొనుగోలు కేంద్రంలో చేర్చిన తర్వాత వారం రోజుల్లో రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు

సాక్షి విలేఖరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి, మార్చి 20(అనంత ప్రభ)
యాడికి మండల సాక్షి పత్రికా విలేకరిగా పనిచేస్తున్న శ్రీనివాసులు గౌడ్ దాదాపు పది రోజుల క్రిందట ద్విచక్ర వాహనంలో రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్ర గాయాలతో కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొంది తన స్వగ్రామమైన చందన లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం అతని స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై పరామర్శించి, ధైర్యంగా ఉండాలని మేమంతా నీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, తలారి నాగేష్, తలారి శివ తదితర వైసిపి నాయకులు పరామర్శించారు

యాడికి మండల బిజెపి అధ్యక్షునిగా వద్ది రాజశేఖర్

యాడికి, మార్చి 20(అనంత ప్రభ)
యాడికి మండల బిజెపి అధ్యక్షునిగా వద్ది రాజశేఖర్ ను ఏకగ్రీవంగా నియమించినట్లు జిల్లా బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గం అంకాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సింగరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర లీగల్ కన్వీనర్ పీవీ ప్రతాపరెడ్డి, రామాంజనేయులు ఈ ఎన్నిక సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రాజశేఖర్ మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయి నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, యాడికి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రజల సమస్యలను కూడా తన తోటి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల బిజెపి నాయకులు చింతా చౌడయ్య తదితరులు పాల్గొన్నారు---

అఖిల భారత ఏఐకేఎస్, ఏఐకేఎంఎస్ రెండు సంస్థలు విలీనం

కూడేరు, మార్చి 20 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా అఖిల భారత రైతు కూడేరు సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో జరుగు రెండు పార్టీల విలీన మహా ప్రదర్శనకు ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి రాయుడు తరలి వెళ్లారు. 20,3,2025 తారీకున మాదాల నారాయణస్వామి ప్రాంగణంలో అఖిల భారత రెండు సంస్థలు విలీనం అవుతున్నందున సందర్భంగా అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, అఖిలభారత రైతు పులి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నాగరాజు, కామ్రేడ్ కృష్ణ అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, కామ్రేడ్ రాయుడు అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్ రామంజి ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు, కామ్రేడ్ కోటంక రాజశేఖర్ ఏఐకేఎంఎస్ గార్లదిన్నె మండల కార్యదర్శి, కామ్రేడ్ సంజప్ప, కామ్రేడ్ పెద్దన్న ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు, కామ్రేడ్ చంద్ర ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు, కామ్రేడ్ రాజేష్ అరుణోదయ సాంస్కృతిక సమైక్య కూడేరు మండల కార్యదర్శి కామ్రేడ్ నాగభూషణం అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కమిటీ నాయకులు తో పాటు ప్రత్యేకమైన వివిధ జిల్లాలనుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

స్నేహితుల జ్ఞాపకార్థం అగాపే వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ

యాడికి, మార్చి 20(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. గత సంవత్సరము యాడికి మండలంలోని పెన్నా కాలేజీ ద్వారా మహాబలిపురము ట్రిప్ కు వెళ్ళిన విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు పెద్దవడుగూరు మండలం అప్పిచెర్ల శేషారెడ్డి, యాడికి మండలం కుందనకోట పెద్దిరాజు సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోవడం మనకందరికీ తెలిసిందే. వారి స్నేహితులు వీరన్నపల్లె కమలేశ్వర్, మహేష్ రెడ్డి, పవన్ కళ్యాణ్ వీరు తమ స్నేహితుల జ్ఞాపకార్థమై అగాపే ఆశ్రమానికి 2 నెలల సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ, సొంత వారి కోసం రక్తసంబంధీకులు కూడా ఏమీ చేయలేనటు వంటి సమాజంలో స్నేహితుల కోసం, ఇంత దాతృత్వం నేనెక్కడ చూడలేదని వారిని ప్రశంసించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమంలోని వారంతా వారికి వారి స్నేహానికి కృతజ్ఞతలు తెలిపారు

లైనింగ్ పనులు చేస్తామంటే చూస్తూ ఊరుకోం.... ఎన్ రామకృష్ణ

ఆత్మకూరు, మార్చి20 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రామకృష్ణ గురువారం రోజున రైతులతో కలిసి ప్రభుత్వం అవలంబిస్తున్న లైనింగ్ పనులపై ప్రస్తావించారు. రైతులకు నష్టం చేకూర్చే హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపకపోతే రైతులు కౌలు రైతులు కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకోల తో ఉద్యమిస్తామని
ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లుపాల రామకృష్ణ అన్నారు. ఆత్మకూరు మండలంలో హంద్రీ నీవా కాలువ కింద ఉన్న బోర్లు బావులు అడుగంటి పోతున్నాయని ఆ నీళ్లు ద్వారా ఎన్నో గ్రామాలు లక్షల్లో ఎకరాలు సాగు చేసుకుంటున్నారని తెదేపా ప్రభుత్వం లైనింగ్ పనులు చేసా-్రమంటే ఉపేక్షించేది లేదని కాంట్రాక్టర్లు లైనింగ్ అత్యుత్సాహం చూపిస్తున్నారని లైనింగ్ పనులు చేస్తే పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున రైతులను కలుపుకొని కాంట్రాక్టర్ లను కాలువ వెంబడి తరమాల్సి వస్తుందని లైనింగ్ పనులను ఎప్పుడు మొదలుపెడితే అప్పుడు సామాగ్రి ధ్వంసం చేస్తామని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రామకృష్ణ హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే లైనింగ్ పనుల టెండర్లు రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఊర్లో తిరగనివ్వకుండా కాలువ వెంబడి లైనింగ్ పనులు చేయనివ్వకుండా పనులు ఆపేస్తామని ఎన్ రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
రైతుల మీద అభిమానం ఉంటే హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి 10000 క్యూసెక్కులు నీటి ప్రవాహ సమర్థం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.లైనింగ్ పనులు వెంటనే ఆపాలని లేదంటే తెదేపాకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయని రైతుల తరపున ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేశారు. లైనింగ్ పనులు ఆపకపోతే రైతులు కౌలు రైతులు సంఘాలు ప్రజా సంఘాలు వాపక్ష పార్టీలు అందర్నీ కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన చేపడతామని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్ నాయక్, నాగరాజు నాయక్, నారాయణ, సూరి , సర్దాని, వెంకటేశు, పుల్లారెడ్డి, బయన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు

బంగారం నిలువు' దోపిడీ' వస్తువులు మాయం.. భక్త దంపతుల్లో అయోమయం

ఉరవకొండ, మార్చి20 (అనంత ప్రభ)
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఓ భక్త దంపతులు సమర్పించిన 40 గ్రాముల బంగారు నగల గల్లంతపై దేవస్థాన ఈవోను సిబ్బందిని బాధిత భక్తులు నిలదీశారు. దీంతో అధికారులకు సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి.
వివరాలు ఇలా ఉన్నాయి ఆమిదాల గ్రామానికి చెందిన వేలూరు రంగయ్య దంపతులు ఇటీవల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిలువు దోపిడీ సమర్పించారు. నిలువు దోపిడీలో భాగంగా ఓ ఉంగరం, ఓ ముక్కెర, జత కమ్మలు కాళ్ల పట్టీలు సమర్పించారు. 40 గ్రాముల విలువచేసే బంగారంతో పాటు వెండి ఆభరణాన్ని సమర్పించారు.
దేవస్థానంలో హుండీని లెక్కించారు. అయితే బంగారు వెండి నిలువు దోపిడీ ద్వారా సమర్పించిన వస్తువుల వివరాలు వెల్లడి చేయలేదు. దీంతో బంగారు నగల ధాత అధికారులను సిబ్బందిని నిలదీశారు. వారికి ముచ్చెమటలు పట్టాయి.
నిలువు దోపిడీ సమర్పించిన బంగారు నగల వివరాలు గల్లంతుపై భక్త దంపతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని భక్తులు బాధిత దంపతులు దేవస్థాన ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.
కాగా గతంలో హుండీ డబ్బులను దొంగలించిన ఘటనలున్నాయి. అలాగే భక్తులు సమర్పించిన కానుకలు సైతం పక్కదారి పట్టిన ఘటనలున్నాయి. ఏది ఏమైనప్పటికీ అధికారుల్లో, సిబ్బందిల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించింది.
దీంతో భక్తుల్లో అసహనం పెరిగి విరాళాలు అందజేయటానికి వెనుకాడే పరిస్థితి దాపురించింది. నిలువు దోపిడి బంగారు వస్తువుల మాయంపై తక్షణమే చర్యలు చేపట్టాలి

అంగనవాడి టీచర్ల కు 3 రోజుల శిక్షణ తరగతులు

కూడేరు, మార్చి 20 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిడిపిఓ బీఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ..
ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు ప్రభుత్వము ఆదేశాల మేరకు నవచేతన, ఆధార్ శీలా పోషణ బీ పడాయిబి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూడేరు మండలంలో 48 మంది అంగన్వాడి కార్యకర్తలకు జల్లి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ట్రైనింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసు చిన్నారుల అభివృద్ధిని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆట పాటలతో విద్య నేర్పే విధానం పైన శ్యామ్ ,మ్యామ్ పిల్లల గ్రోత్ పైన సూక్ష్మ పోషక లోపాలు ,పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతుల గురించి మానసిక ఆరోగ్య స్థితిగతులపై మెరుగుపరచుటపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో సిడిపిఓ శ్రీదేవి, అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నా

పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి , మార్చి20 (అనంత ప్రభ)
జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు .ప్రధానమంత్రి విశ్వకర్మ, పిఎంఈజీపి పథకం కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలాల వారిగా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుపెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమ-యంలోపు పరిష్కరించాలని తెలిపారు , %జుజు% పొల్యూషన్ బోర్డుకు 3 దరఖాస్తులు పెండింగ్‌లోఉన్నాయనిఆదేశించారు.
56 దరఖాస్తులు ఒక వారంలోపు క్లియర్ చేయాలని ఆదేశించారు.
విద్యుత్ ఖర్చు సబ్సిడీని సంవత్సరానికి రెండుసార్లు క్లెయిమ్ చేయాలి. మొదటి ఆరు నెలల అనగా ఏప్రిల్- సెప్టెంబర్ మరియు రెండవది అక్టోబర్- మార్చి నిర్వహించాలని ఆదేశించారు.

నిధులు కొరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, మార్చి 20(అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందజేశారు.
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కరువు మండలాలకు వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే శింగనమల నియోజకవర్గ పరిధి మొత్తం గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, రూరల్ అభివృద్ధి కోసం ఎక్కువగా నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గతంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు. సమస్యల పై ఉపముఖ్యమంత్రి

భూముల గ్రౌండ్ వాల్యుయేషన్ నిర్వహించిన ఈ సర్వే డిప్యూటీ తహశీల్దారు

కూడేరు, మార్చి 20 (అనంత ప్రభ)
కూడరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామ రెవెన్యూ నందు రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు గురువారం రోజున గ్రౌండవ్యాలిడేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఇటీవల గ్రౌండ్ ట్రూ తింగ్ కార్యక్రమలో ఆయా గ్రామం రైతులకు ఈ నోటీసు ఇచ్చి భూములు కొలవడం జరిగింది.తదుపరి కార్యక్రమములో భాగంగా ఆ గ్రామ రైతులకు గ్రౌండ వ్యాలిడెషన్ వివరాలను తెలియజేశారు. గ్రౌండ్ వ్యాలుడేషన్ లో రెవెన్యూ రికార్డులో ఉన్న వివరాల మేరకు తాజాగా రైతులు సాగు భూములు గట్ల మధ్య వ్యత్యాసం ఐదు సెంట్లు అటో ఇటో రైతులు ఒకరికి ఒకరు సమన్వయంతో రికార్డుల మేరకు సరిచూసుకోవాలని గ్రామాలలో రైతులు రీ సర్వే అధికారులకు సహకరించి భూమి గట్ల మధ్య వ్యత్యాసాన్ని సరిచూసుకోవాలని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, మండల సర్వే అయేష సిద్ధికి, గ్రామ సర్వేయర్లు శివ , విలేజి రెవెన్యూ అధికారి గోపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో దరఖాస్తుల ఆహ్వానం

యాడికి, మార్చి 20(అనంత ప్రభ)
యాడికి మండలము వేములపాడు గ్రామ సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 - 2026 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశానికి ఈనెల 22 నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, బడి మానేసిన పిల్లలు, అనాథలు, పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే పరిశీలించి ఎంపికైన విద్యార్థులకు ఫోను ద్వారా విషయం తెలియజేస్తారని, సంబంధిత పా-ఠశాల నోటీసు బోర్డులో నేరుగా చూడవచ్చని, ఏమైనా వివరాలు కొరకు 7075159996, 7075039990 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు

రూ. 1.70 లక్షల నగదు స్వాధీనం... ఐదుగురు మట్కారాయుళ్లు అరెస్టు

తాడిపత్రి, మార్చి20 (అనంత ప్రభ)
తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ఈరోజు తాడిపత్రి పట్టణంలో మట్కాపై పోలీసులు దాడులు నిర్వహించారు. తాడిపత్రి అర్బన్ సి.ఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి మట్కాలో కీలకమైన మునీర్ తో పాటు మొత్తం ఐదుగుర్ని అరెస్టు చేశ-ారు. వీరి నుండీ రూ. 1.70 లక్షల నగదు, మట్కా చార్ట్, తదితరాలు స్వాధీనం చేసుకున్నారు